పత్రికాప్రకటన కాకినాడ, జనవరి 10, 2020.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు జిల్లా కలక్టర్లు, ఎస్.పిలు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రమేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారంనాడు విజయవాడ ఎన్ఐసి నుండి జిల్లా కలక్టర్లు, ఎస్.పి లతో స్థానిక సంస్థల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమీషనర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలను చాలాంజింగ్‌గా తీసుకొని పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలని కలక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ముద్రణను ప్రారంభించడం జరిగిందని వచ్చే సోమవారంనాటికి పూర్తవుంతుందని తెలిపారు. అలాగే మొదటి విడతలలో మూడు డివిజన్లలో 1946 పోలింగ్ స్టేషన్లలలోను, రెండవ విడత 4 డివిజన్లలో 1946 పోలింగ్ స్టేషన్లలోను స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపట్టామని కలక్టరు తెలిపారు. అదే విధంగా 6544 బ్యాలెట్ బాక్సులు అవసరమై ఉండగా 3044 బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని, ఒక వెయ్యి కేరళ రాష్ట్రంలోని కొల్లం నుండి తీసుకురావడం జరిగిందన్నారు. మరో 2500 బాక్సులు తిరువళ్లూరు నుండి 2-3 రోజుల్లో తీసుకురానున్నామని కలక్టరు తెలిపారు. రిటర్నింగు అధికారులను, అసిస్టెంట్ రిటర్నింగు అధికారులను నియమించుటకు చర్యలు సబ్ కలక్టరు, ఆర్డిఓలు చేపట్టారని కలక్టరు మురళీధర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నిర్వహణ శిక్షణ ఇచ్చుటకు మాస్టర్ ట్రైనీలను గుర్తించామని తెలిపారు. పోలింగు పర్సన్స్, మైక్రోఅబ్జర్వర్సు 19000వేల మంది అవసరముకాగా వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. స్టాట్యుటరి, నాన్ స్టాట్యుటరి కవర్స్, పారమ్, బుక్స్ సిద్ధం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగు సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, స్ట్రాంగ్ రూమ్సు ఏర్పాటుకు చర్యలు చేపడతామని కలక్టరు తెలిపారు. కాకినాడ, రాజమహేంద్రవరం ఎస్.పిలు లా అండ్ ఆర్డర్, పోలీసు బందో-బస్తు ఏర్పాటుకు చర్యలు చేపడతారని కలక్టరు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపడతామని కలక్టరు మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్.పి అద్నాన్ నయీం అస్మి, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, డిపిఓ ఆర్ విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)